క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌కు వినతి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నల్లగొండలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) టి.పూర్ణచంద్రకు ఆ గ్రామానికి చెందిన యువజన నాయకుడు దేశబోయిన నర్సింహ వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, వైద్యశాలలో మందుల కొరత తీర్చాలని, డ్రైయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం


బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : స్వచ్ఛ వాయు సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో నీలగిరి మున్సిపాలిటీలో రెండో స్థానంలో నిలవడంతో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం వైఎంసీఏ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎంసీఏ జిల్లా అధ్యక్షుడు టీఎస్.విలియమ్స్, క్రిష్టాఫర్, పసల శౌరయ్య, ప్రవీణ్‌కుమార్, ఆశయ్య, ప్రేమ్‌కుమార్, దుబ్బ పరమేష్, దుబ్బ అనిల్, వంగాల అనిల్‌రెడ్డి, ఇబ్రహీం, అశీమి, ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

దివ్యాంగుల గుర్తింపు శిబిరం

చండూరు(గట్టుప్పల్) : లైట్, లైఫ్ యూత్ సహకారంతో జాతీయ మానసిక వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. అంగవైకల్యం, మానసిక వికలాంగులు, పోలియో బాధితుల వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో దోర్నాల వినయ్‌కుమార్, బి సుభాష్, ఎస్.రాజు, పి మల్లేష్, డి.కుమారస్వామి ఎస్.ఉపేందర్, సీహెచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

చిన్నారికి చేయూత


నగదు అందజేస్తున్న ఓర్సు పెంటయ్య

కనగల్ : మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన తలారి కళమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె భర్త కూడా ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అనాథ అయిన వారి కుమార్తెకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఓర్సు పెంటయ్య మంగళవారం రూ.10 వేల నగదు అందజేసి మానవత్వం చాటుకున్నాడు. ఆయన వెంట తలారి మల్లేష్, శివ, శంకర్, సాయి, పెరిక లింగయ్య, గోర్రె లింగయ్య తదితరులు ఉన్నారు.

పలువురికి సన్మానం


సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన బోయపల్లి శంకర్, వెంకన్న బెల్టు షాపులను స్వచ్ఛందంగా మూసివేస్తామని ముందుకు రావడంతో వారిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్‌లో శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి, మాదగోని దేవలోకం, నడిపల్లి యాదయ్య, మేడి యాదయ్య, మాదగోని రుషిగౌడ్, భీమగోని స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డెపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి సమకూర్చిన రూ.10 వేలను మంగళవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ అందజేశారు. అంతేకాకుండా ఆ గ్రామ కార్యకర్తల తరఫున రూ.10 వేల నగదు, పాలకూరి వెంకటేష్‌గౌడ్ క్వింటాలు బియ్యం అందజేశారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేశ్, మాజీ ఉప సర్పంచ్‌లు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన దాసరి యేసయ్య, ఆక పర్వతాలు రెండు రోజుల క్రితం మృతి చెందారు. బాధిత కుటుంబాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ గఫార్ మంగళవారం పరామర్శించి కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

పొంగిపొర్లిన కాలువ

తిప్పర్తి : డిస్ట్రిబ్యూటరీ-40 ద్వారా నీటిని విడుదల చేయడంతో మంగళవారం మండలంలోని యరగడ్డలగూడెం గ్రామ సమీపంలో ఎల్ 11 కాలువ పొంగిపొర్లింది. దీంతో కాలువ దెబ్బతింది. ఐబీ అధికారులు వెంటనే స్పందించి కాలువ నీటిని నిలిపివేశారు. ఈసందర్భంగా ఐబీ ఏఈ శివ కుమార్‌ను మాట్లాడుతూ రైతులు అధికారులను సంప్రదించకుండా గేట్ ఎత్తడంతో ఎల్ 11కాలువ పొంగి నీరు పంట పొలాల్లోకి చేరిందన్నారు. మరమ్మతులు చేసిన తరువాత నీటిని విడుదల చేస్తామన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి


నల్లగొండ టూటౌన్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నకిరేకల్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


నార్కట్‌పల్లి : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


మునుగోడులో..


చండూరులో..


శాలిగౌరారంలో..

నల్లగొండ టౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూమి, భుక్తి కోసంఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, సీహెచ్.లక్ష్మీనారాయణ, ఎం.డీ.సలీం, పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, మన్నెం భిక్షం, కోట్ల అశోక్‌రెడ్డి, రవీంద్రకుమార్, ధనుంజయ్, సైదాచారి, బూతం అరుణకుమారి, గాదె నర్సింహ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ వర్ధంతిని ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, లక్ష్మీ, బుచ్చమ్మ, ఇందిర, స్వరూప, క్రాంతి, మమత పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సాగర్ రోడ్డులో ఆమె విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకన్న, వెంకన్నగౌడ్, సింగం రమేష్‌యాదవ్, లక్ష్మణ్, హరి, యాదగిరి పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సాగర్ రోడ్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, సట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిదాయం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్‌లో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుడు కటికం సత్తయ్యగౌడ్, కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, మిర్యాల యాదగిరి, చెన్నయ్య, కోనేటి నర్సింహ, పగిల్ల సైదులు, నగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : చాకలి ఐలమ్మ వర్ధంతిని కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నకిరేకల్ పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మరాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కొండ వెంకన్న, యాసారపు శంకర్, చెరుకు వీరయ్య, పగిళ్ల వెంకన్న, అంబటి చిరంజీవి, చిట్యాల నిర్మల, చెరుకు యాదగిరి, యాసారపు లింగస్వామి, చెరుకు ఉపేందర్, దుప్పలపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని జరుపుకున్నారు. కందాల ప్రమీల, బొజ్జ చిన వెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్, ప్రకాష్‌రావు, మర్రి వెంకటయ్య, వంటిపాక కృష్ణ అంబేద్కర్, ఆదిమల్ల శ్రీను పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : చాకలి ఐలమ్మ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, దండు రవి, కొప్పు శ్రవణ్‌కుమార్, ఆమనగంటి వేణు, పల్ల అశోక్ , మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ వర్ధంతిని చిట్యాల పట్టణంలో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, సీపీఎం నాయకులు జిట్ట స్వామి, పిల్లలమర్రి వెంకటేశం, చెరుపల్లి శ్రీను పాల్గొన్నారు.

కేతేపల్లి: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్, సీపీఎం, రజక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జటంగి వెంకటనర్సయ్య యాదవ్, చందా రామ్మూర్తి, చింతా ఆంధ్రయ్య, బొజ్జ చినవెంకులు, ఎస్.మంగమ్మ, బయ్య ముత్తయ్య, ఎస్.జేజయ్య, మధుభాషిని, సీహెచ్.లూర్దుమారయ్య, ఎల్.రాజు, బండమీది అంజయ్య, లూయిసా, మరియమ్మ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: చాకలి ఐలమ్మ వర్ధంతిని మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు బాసాని వెంకన్న, తాందారు నాగయ్య, సత్తయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్, శ్రీకాంత్, శ్రీరాములు, అనుముల వెంకన్న, గోవర్ధన్, మల్లేష్, సతీష్, ఉపేందర్, మహేశ్, హరీష్ పాల్గొన్నారు.

మునుగోడు: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం మునుగోడులో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రేవెల్లి అంజయ్య, బాతరాజు సత్తయ్య, పగిళ్ల భిక్షం, రేవెల్లి రాజు, పగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మహేశ్వరం సతీష్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్ నల్లా యాదయ్య, పగడాల లింగయ్య, పగడాల రఘు, యాదయ్య, రమావత్ శ్రీను, ఎడ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : చాకలి ఐలమ్మ వర్ధంతిని చండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి కవి, రచయిత నాగిళ్ళ శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

నిధులు మంజూరు చేయాలని సీఎంకు వినతి

నకిరేకల్ : సీఎం రేవంత్‌రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంకు వినతిపత్రం అందజేశారు.

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

రామగిరి(నల్లగొండ): పాత బస్తీ మాధవనగర్ వినాయకుడి నిమజ్జన ఏర్పాట్లను నల్లగొండ ఆర్డీఓ రవి.. డీఎస్పీ శివరాంరెడ్డి తో కలిసి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐలు, ఎలక్ట్రిసిటీ అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

నార్కట్‌పల్లి: హైదరాబాద్‌లో ఉంటూ గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. నార్కట్‌పల్లి మండలం చిన్నతుమ్మలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులోనిబావి గ్రామానికి చెందిన కమ్మలపల్లి నరేష్(29) ఏడేళ్ల నుంచి హైదరాబాద్‌లో ఉంటూ గ్రూప్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నాడు. మంగళవారం ఉదయం అతడికి గుండెలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లేసరికి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం నుంచి సీపీఐ ఆధ్వర్యంలో 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు నల్లగొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ తెలిపారు. గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

'ఆదర్శ'లో నాస్ పరీక్షలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం 6, 9వ తరగతి విద్యార్థులు నాస్(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్షలు రాశారు. 6వ తరగతిలో 64 మందికిగాను 52 మంది, 9వ తరగతిలో 90 మందికిగాను 78 మంది ఈ పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్


విజేతలతో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ 1985-86 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సహకారంతో మంగళవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్లగొండ ఆధ్వర్యంలో పెదకాపర్తిలో ఖోఖో పోటీలు నిర్వహించారు. అండర్-14 బాలికల విభాగంలో మొదటి స్థానంలో పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు, ద్వితీయ స్థానంలో చిన్నకాపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు, అండర్-14 బాలుర విభాగంలో మొదటి స్థానంలో పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో చిట్యాల లోయోలా స్కూల్ విద్యార్థులు, అండర్-17 విభాగంలో మొదటి స్థానంలో పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో నేరడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు పూర్వ విద్యార్థులు సమకూర్చిన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మజ, పూర్వ విద్యార్థులు కోయగూర శ్రీను, ఎదుళ్ళ ప్రభాకర్‌రెడ్డి, పొట్లపల్లి వెంకన్నగౌడ్, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం నరేష్, వల్లందాస్ విద్యాసాగర్‌రావు, సిప్పిడి మోహన్‌రెడ్డి, గంగాపురం భాస్కర్, వెలకుర్తి రమణ, శ్రీదేవి, జానకి, జ్యోతి రాణి పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు


గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో పూజలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ పట్టణంలో మట్టి గణపతికి పూజలు చేస్తున్న చిన్నారులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని రవీంద్రనగర్‌లో వినాయకుడి మండపం వద్ద మంగళవారం రవీంద్రనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈసం సృజన్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యనిజాల వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు, రమేష్, వెంకన్న, కోటి, భాస్కర్, రాంబాబు, రామకృష్ణ, రేవంత్, హేమంత్ భక్తులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీలోని చీమలగడ్డ పద్మశాలీ కాలనీలో గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ నేత దైద రవీందర్ మంగళవారం పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

శాలిగౌరారం: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవ నిర్వాహకులతో కలిసి వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణపతి లడ్డూకు రూ.ఇరవై ఒక్క వేయి

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామం ముత్యాలమ్మ కాలనీలో గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ ఉత్సవాలు మంగళవారం ముగిశాయి ఈ సందర్భంగా గణేశుడి చేతిలో ఉంచి పూజలు చేసిన లడ్డూకు వేలం నిర్వహించారు. సాగర్ల శ్రీను రూ.21000 లడ్డూ దక్కించుకోగా, శాలువాను పాకాల లింగస్వామి రూ.7016 లకు దక్కించుకున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలి


కట్టంగూర్ : సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు

కేతేపల్లి: పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ ఆదేశించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో మంగళవారం పలు వార్డులు, డంపింగ్ యార్డు, శ్మశానవాటికను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమిక, జెడ్పీ, అంగన్‌వాడీ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, హెచ్ఎం వి.రాధాకృష్ణమాచార్యులు పంచాయతీ కార్యదర్శి నాగమణి ఉన్నారు.

ఆకస్మిక తనిఖీ

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామాన్ని మంగళవారం చిట్యాల మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం, పాఠశాలలోని డిజిటల్ క్లాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయలక్ష్మి, ఎంపీఓ రమేష్, ఎంఈఓ నర్సింహ, ఏపీఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు అన్నారు. పరడ గ్రామంలో శానిటేషన్, శ్మశానవాటిక, కంపోస్ట్ షెడ్, డ్రెయినేజీలను ఆయన పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం సైదులు, పీఆర్ఏఈ జమీల్ ఉన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కనగల్ : 'మహాజనులు రాజ్యాధికారం సాధించడం ఎలా' అనే అంశంపై మహాజనుల రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దుబ్బ దేవేందర్ మాదిగ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రవణ్, దుబ్బ జానయ్య, దుబ్బ సైదులు, ఆదిమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాల బాధితుల గుర్తింపు సర్వే

చండూరు (గట్టుపల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇటీవల డెంగీ కేసు నమోదయింది. దీంతో వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారులు అప్రమత్తం అయ్యారు. గ్రామంలో బ్లీచింగ్ చేయడంతోపాటు, దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నారు. డాక్టర్ భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విష జ్వరాల పీడితులను గుర్తించడంతోపాటు అత్యవసర చికిత్స చేస్తున్నారు. రక్త నమూనాలు సేకరిస్తున్నారు. విష జ్వరాలు వచ్చిన వారు స్థానిక సబ్ సెంటర్‌కు రావాలని డాక్టర్ భాస్కర్ సూచించారు.

విద్యార్థులకు దాతల చేయూత


కేతేపల్లి: క్రీడా సామగ్రి అందజేస్తున్న పెండెం కృష్ణకుమార్

చిట్యాల: గుండ్రాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులకు దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మూడు లక్షల పన్నెండు వేల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, సాండిల్స్‌ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల ఎంఈఓ కుకుంట్ల నర్సింహ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు అంజమ్మ, హెచ్ఎంలు వెంకట్‌రెడ్డి, వెంకట్‌రావు, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, బెల్లం గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

కేతేపల్లి: మండలంలోని తుంగతుర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నాలుగుమార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ పెండెం కృష్ణకుమార్ మంగళవారం క్రీడా సామగ్రి, జాతీయ నాయకుల చిత్రపటాలు, క్లాత్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చలమళ్ల అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు జి.సురేష్‌రెడ్డి, వెంకటరత్నం, మనోహర్, వెంకన్న, గోపి, సువరలాదేవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, బ్యాగులు, స్టడీ మెటీరియల్..

కనగల్ : పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చినమాదారం హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు నోట్ బుక్కులు, బ్యాగులు, స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బోర్డు డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్ రాంరెడ్డి , హెచ్ఎం వి.పద్మ మాజీ సర్పంచ్ దేప నరేందర్‌రెడ్డి, మండల ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఏఈ వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆట వస్తువులు అందజేత

మునుగోడు: మండల కేంద్రంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట వస్తువులను మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సైదులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, రావిరాల కుమారస్వామి, దుబ్బ రవి, మల్లాచారి, రేవెల్లి మల్లేష్, లింగస్వామి, వనం సైదులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


తిప్పర్తి : ఇండ్లూరులో మాట్లాడుతున్న సీడీపీఓ నిర్మల

మునుగోడు: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల పంచాయతీ అధికారి స్వరూపరాణి అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా మంగళవారం ఇప్పర్తి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని దోనిపాముల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై సూపర్‌వైజర్ సత్తమ్మ వివరించారు.

తిప్పర్తి : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. మంగళవారం తిప్పర్తి మండలంలోని ఇండ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహర వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శౌకత్ అలీ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, సుజాత, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు రక్తహీనతను అధిగమించాలి

మర్రిగూడ : మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, ఎం.శ్రీలత మాట్లాడుతూ విద్యార్థినులు పోషకాహారం తీసుకుని రక్తహీనతను అధిగమించాలన్నారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ దీపక్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత లోపం ఉన్న విద్యార్థినులకు ఐరన్ టాబ్లెట్స్ అందించారు. కార్యక్రమంలో వైద్యురాలు మేనక, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్: కాంట్రాక్టు వర్కర్లు, నాన్ పర్మినెంటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20 నుంచి 26 వరకు అధికారులకు వినతి పత్రాలు, 28న కలెక్టరేట్ ఎదుట ధర్నా, 30న చలో హైదరాబాద్ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సీహెచ్. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, ఎండీ.సలీం, అవుట సైదులు, దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతంరెడ్డి, యాదయ్య, పరిపూర్ణచారి, సుధీర్, సత్యనారాయణ, గణేశ్, పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు మూసివేయాలని ర్యాలీ

మునుగోడు: బెల్టు దుకాణాలను వెంటనే మూసివేయాలని కోరుతూ మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మద్య పానం సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు అనారోగ్యానికి గురవుతామనానరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు జనిగల మహేశ్వరిసైదులు, జాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఈద నిర్మలయాదయ్య, గోదాల శంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగపాక రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర అధ్యక్షుడు

చిట్యాల: ఉరుమడ్ల గ్రామంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి ఇంటిని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహమూర్తి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లింగస్వామి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. వీహెచ్‌పీ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి సత్యం, కోరబోయిన లింగస్వామి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు వీరమల్ల చరణ్, మధు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

నల్లగొండ టౌన్: పట్టణానికి చెందిన రిజర్వుడు ఇన్‌స్పెక్టర్ డాక్టర్ పల్లె కిశోర్‌కుమార్-ఝాన్సీ దంపతులకు వేములవాడ జనకల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో జరిగిన కార్యక్రమంలో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందజేశారు. ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ డింగి నరేందర్‌గౌడ్, మాజీ న్యాయమూర్తి బూరుగుల మధుసూదన్, డాక్టర్ కోటేశ్వర్‌రావులు వీరికి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాగంటి ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్ర నిల్వలు కొనుగోలు చేయాలి

నల్లగొండ టౌన్: చేనేత కార్మికులు, సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన చేనేత వస్త్ర నిల్వలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతన్నలకు రూ.30కోట్ల రుణ మాఫీ, రూ.280 కోట్ల బకాయిలను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత రుణాలు, సహకార సంఘాల రుణాలు పూర్తిగా మాఫీ చేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కోశాధికారి గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, గడ్డం దశరథ, రాపోలు వెంకన్న, మధు పాల్గొన్నారు.